క్లుప్తంగా

నేడు వజ్రోత్సవాలు

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల సెయింట్ ఆల్ఫోన్సెస్ హైస్కూల్‌లో నేడు వజ్రోత్సవాలు జరగనున్నాయి. పాఠశాల స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవాలు ఘనంగా నిర్వహించుకోనున్నారు. పాఠశాల పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు భాగస్వాములై వేడుకలకు సహకరించనున్నారు.

రైతుల ఖాతాల్లో రైతు భరోసా జమ

మునుగోడు: రైతు భరోసా మునుగోడు క్లస్టర్ పరిధిలోని రైతులకు అందుతోంది. మొదటి దఫాగా మండలంలోని గుండ్లోరిగూడెం గ్రామాన్ని ఎంపిక చేసి పథకాలు ప్రారంభించారు. ఆ గ్రామ రెవెన్యూ పరిధి మునుగోడు క్లస్టర్‌లో కలిసి ఉండడంతో ఆ గ్రామంలోని రైతులతోపాటు మునుగోడు, జమస్థాన్‌పల్లి, రావిగూడెం, జక్కలవారిగూడెం గ్రామాల్లోని మొత్తం 6373 ఎకరాలకు సంబంధించిన 2895 మంది రైతులకు ఎకరానికి రూ. 6వేల చొప్పున మొత్తం రూ.3,82,40,285 రైతుల ఖాతాల్లో జమ చేశారు.

మెగా వైద్య శిబిరం

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే హెల్త్ క్యాంప్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అదనపు అధికారి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి కోరారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సంపూర్ణ సురక్ష కేంద్రం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రత్నప్రభ, అరుంధతి, సుధాకర్, రమేష్, భగవాన్ నాయక్, విజయ్‌కుమార్, లావణ్య మమత, అశ్విని తదితరులు ఉన్నారు.

'స్థాయికి మించి విమర్శలు చేయడం సరికాదు'

నల్లగొండ టూటౌన్ : కాంగ్రెస్ నాయకులు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుమ్ముల మోహన్‌రెడ్డి స్థాయిని మించి కేటీఆర్‌పై విమర్శలు చేయడం సరైంది కాదని నీలగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ అభివృద్ధికి మూలకారణం కంచర్ల భూపాల్‌రెడ్డి అని అన్నారు. ఈ సమావేశంలో అభిమన్యు శ్రీనివాస్, కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, రవీందర్‌రెడ్డి, సహదేవరెడ్డి, మారగోని గణేశ్ పాల్గొన్నారు.

మీ సేవ కేంద్రాల్లో తనిఖీలు

చిట్యాల: పట్టణంలోని మీ సేవ కేంద్రాలను గురువారం తహసీల్దార్ కృష్ణనాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిట్యాల పట్టణంలోని మీసేవ కేంద్రాల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని చిట్యాలకు చెందిన గ్యార శేఖర్ ఈ నెల 23వ తేదీన తహసీల్దార్‌కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ తనిఖీ చేపట్టారు. మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు తహసీల్దార్ గుర్తించారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి



సులోచనను సత్కరిస్తున్న డీఈఓ

చిట్యాల: పదవీ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని డీఈఓ బి.భిక్షపతి అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామ యూపీఎస్‌లో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న సులోచన గురువారం ఉద్యోగ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ సైదానాయక్, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం చెరుకు పాండు, గోవర్ధన్, నర్సింహ, అరుణ, సుధాకర్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశం

చండూరు : చేనేత సహకార సంఘం అభివృద్ధికి అందరూ సహకరించాలని మాజీ సర్పంచు కోడి గిరి బాబు అన్నారు. గురువారం చేనేత సహకార సంఘం, చేనేత పరిరక్షణ సేవాసమితి (సీపీఎస్) ఆధ్వర్యంలో చండూరులో నిర్వహించిన చేనేత కళాకారుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం చైర్మన్ డీసీసీబీ డైరెక్టర్ జూలూరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, మాజీ కౌన్సిలర్లు చిలుకూరి రాధిక శ్రీనివాస్, గుంటి వెంకటేశం, ఉభయ ఆలయాల ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ భర్త మృతి

తిప్పర్తి : అనిశెట్టి దుప్పలపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వంటిపాక సుశీల భర్త వంటిపాక పరశురాములు అనారోగ్యంతో మృతి చెందాడు. పరశురాములు మృతదేహాన్ని గురువారం నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.అదేవిధంగా పరశురాములు మృతదేహాన్ని తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మాజీ ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జాతిపిత గాంధీకి ఘన నివాళి

నల్లగొండ: గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, తిప్పర్తి మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయంలో ..

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం నల్లగొండలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్‌బీ డీఎస్పీ రమేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ విఠల్‌రెడ్డి, ఏఓ శ్రీనివాస్, సీఐ శ్రీనునాయక్, ఆర్‌ఐ సంతోష్, సూరప్పనాయుడు, ఆర్‌ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ..

నల్లగొండ టూటౌన్ : గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్మాగాంధీ యూనివర్సిటీలో గాంధీ విగ్రహానికి వీసీ ఖాజా అల్తాఫ్ హుసేన్ పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్‌డీ కొప్పుల అంజిరెడ్డి, ప్రొఫెసర్ ఆకుల రవి, శ్రీదేవి, సురేష్‌రెడ్డి, అరుణప్రియ, మారం వెంకటరమణరెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నకిరేకల్ పట్టణంలో మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూజర్ల శంభయ్య, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, గాదగోని కొండయ్య, వీరు, సైదులు, నర్సింహ, సునీల్, వెంకన్న, రవి, లక్ష్మీనారాయణ, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వంటెపాక నక్షత్, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

నకిరేకల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుడిగె సైదులు, గర్రె మురళీమోహన్, వెంకన్న, యానాల శ్రీనివాస్‌రెడ్డి, సాయన్న, డాకయ్య, శ్రీకాంత్, రాములు, మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : గాంధీ వర్ధంతిని గురువారం నార్కట్‌పల్లి మండలంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భారత్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, స్రవంతి, రాధారపు భిక్షపతి, అజీజ్, యానాల రాంరెడ్డి, మట్టిపల్లి శ్రీను, శ్రీపతి గణేశ్, మర్రి లింగస్వామి, తదితరులు ఉన్నారు.

కనగల్ : గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చిత్రపటానికి కనగల్‌లో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ అధ్యక్షురాలు డాక్టర్ శివలీల పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మల్లేపల్లి వెంకటయ్య, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, మల్లేపల్లి వీరసేనారెడ్డి, వసంత కుమారి, గోవర్ధన్, పూర్ణచంద్రారెడ్డి పాల్గొన్నారు.



నల్లగొండ: గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నకిరేకల్ : గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత



నార్కట్‌పల్లిలో..



నివాళులర్పిస్తున్న ఎంజీయూ వీసీ, విద్యార్థులు

వేతనాలు విడుదల చేయాలని ధర్నా



కార్మికులతో మాట్లాడుతున్న కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్

నల్లగొండ టూటౌన్ : మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండీ. సలీం డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు గురువారం ఉదయం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలు అవుతున్నా కార్మికులు వేతనాలు ఇవ్వకుండా జాప్యం చేస్తే వారి జీవనం ఎలా గడుస్తుందని ప్రశ్నించారు. కార్మికుల ఏరియర్స్ తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ వచ్చి వేతనాలు ఇస్తామని హామీ ఇవ్వడంతో కార్మికులు ధర్నా విరమించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కోట్ల అశోక్‌రెడ్డి, గుండమల్ల శ్రీనివాస్, పేర్ల సంజీవ, పెరిక కళ్యాణ్, పెరిక కృష్ణ, జీడిమెట్ల నరసింహ, కత్తుల కృష్ణవేణి, పందుల లింగయ్య, ఎర్ర శ్రీను, పాండు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనకు ప్రాజెక్టు కీలకం

రామగిరి(నల్లగొండ): రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు రిపోర్టు పరిశోధనకు కీలకమని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.సాలయ్య అన్నారు. ఎన్జీ కళాశాలలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రీసెర్చ్ మెథడాలజీ అండ్ ప్రాజెక్టు రిపోర్ట్ అనే అంశంపై గురువారం విద్యార్థులకు విస్తృతోపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు రిపోర్టు రూపొందించడపై విద్యార్థులకు అవగాహన ఉండాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కామర్స్ డిపార్ట్‌మెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ జె. నాగరాజు, బిజినెస్ మేనేజ్‌మెంట్ ఇన్‌చార్జ్ సావిత్రి, కామర్స్ అధ్యాపకులు ఎస్. వాసుదేవ్, ఏ.జాన్‌రెడ్డి, ఎన్.శంకరయ్య, ఎస్‌కె. వై బాబా, డాక్టర్ మిర్యాల శ్వేత, నరేష్, వెంకటేశ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీల సమస్యలు పరిష్కరించాలి

రామగిరి(నల్లగొండ): రైతు కూలీల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కోమటిరెడ్డి అనంతరెడ్డి అన్నారు. నల్లగొండలో బుధవారం జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివాసీలు నివసించే ప్రాంతాల్లో ఖనిజ సంపద కార్పొరేట్లకు అప్పగించే ప్రయత్నాలను తాము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. బూటకపు ఎన్‌కౌంటర్లపై సుప్రీంకోర్టు జడ్జీతో విచారణ జరిపించాలని, ప్రాజెక్టులను పూర్తి చేయాలని, వ్యవసాయ రంగానికి 50 శాతం సబ్సిడీతో పరికరాలు, విత్తనాలు, పురుగుల మందులు అందించాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పంగ రవి, కార్యవర్గ సభ్యుడు జన్నె మల్లేష్, వస్పరి బాల మల్లేష్, కొత్తపేట చంద్రయ్య, బాలెం యాదయ్య, బోగరి రామ్‌కోటి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ స్థానాల పునర్విభజన పూర్తి

మునుగోడు: మండల పరిషత్ ప్రాదేశిక (ఎంపీటీసీ) స్థానాల పునర్విభజనను మునుగోడు మండల అధికారులు గురువారం పూర్తి చేశారు. నూతనంగా ఏర్పాటయిన గట్టుప్పల్ మండలంలో వెల్మకన్నె ఎంపీటీసీ స్థానం కలవడంతో దానిని తొలగించారు. ప్రస్తుతం ఉన్న 31 గ్రామ పంచాయతీలను 13 ఎంపీటీసీ స్థానాలుగా ఒక్కో ఎంపీటీసీ స్థానంలో 2వేల ఓటర్లు ఉండేలా సిద్ధం చేశారు. వివరాలు.. 1. చల్మెడ ఎంపీటీసీ స్థానంలో చల్మెడ, కోతులారం, 2.కొంపల్లిలో కొంపల్లి, కల్వకుంట్ల, 3.కిష్టాపురంలో కిష్టాపురం, ఇప్పర్తి, 4.పలివెలలో పలివెల, 5. చీకటి మామిడిలో చీకటిమామిడి, ఎల్లగూడెం, కచలాపురం, 6.చొల్లేడులో చొల్లేడు, సోలిపురం, 7. మునుగోడు-1, 8.మునుగోడు-2లో మునుగోడు, గుండ్లోరిగూడెం, 9.మునుగోడు -3లో మునుగోడు, రావిగూడెం, జక్కలవారిగూడెం, జమస్థాన్‌పల్లి, 10. ఊకొండిలో ఊకొండి, సింగారం, 11.పులిపలుపులలో పులిపలుపుల, రత్తిపల్లి, గంగోరిగూడెం, బీరేల్లిగూడెం, 12.గూడపూర్‌లో గూడపూర్, కల్వలపల్లి, కాశవారిగూడెం, 13. కొరటికల్‌లో కొరటికల్, దుబ్బకాల్వ గ్రామాల ఓటర్లను కలుపుతూ సిద్ధం చేసి గ్రామ పంచాయతీల నోటీస్ బుర్డులో పెట్టారు. ఏదైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని ఎంపీడీఓ శాంతకుమారి కోరారు.

కోమటిరెడ్డిపై కేటీఆర్ వ్యాఖ్యలు సరైనవి కావు



నిరసన వ్యక్తంచేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

నల్లగొండ టూటౌన్: జిల్లాలో ఎంజీ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన మంత్రి కోమటిరెడ్డిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని, కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎంజీయూ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు సర్దార్ నాయక్ అన్నారు. గురువారం ఎంజీయూలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. రైతు ధర్నా సందర్భంగా ఎంజీయూ విద్యార్థుల దగ్గరికి వచ్చి మాజీ మంత్రి కేటీఆర్ మొసలి కన్నీరు కార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు మెస్ చార్జీలను 30 శాతం పెంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు వడ్డే భూపాల్, సందీప్, శ్యామ్, వంశీ, దశరథ్, గౌతమ్, ఉదయ్, సాయిరాం, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్‌ను అభివృద్ధి చేయండి

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని మాజీ జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం ప్రభుత్వాన్ని కోరారు. గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరైనప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పనులు చేయించడం లేదన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ అవ్వారు గీత శ్రీనివాస్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, కిశోర్, అబ్బయ్య పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ట్యాంకుల పరిశీలన

మునుగోడు: మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకులను నెలలో మూడుమార్లు విధిగా శుభ్రం చేయించాలని క్వాలిటీ సెల్ ఏఈ పి.నాగార్జున సూచించారు. గురువారం మునుగోడు మండలంలోని పలు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులను స్థానిక ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మణిదీప్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి పరిశీలించారు. పైప్‌లైన్లకు ఎక్కడైనా లీకేజీ ఉన్నా, ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు.

నేటితో ముగియనున్న గడువు

మర్రిగూడ : రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకునే గడువు నేటితో ముగుస్తుందని ఏఓ హేమలత తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. జనవరి ఒకటో తేదీ 2025 లోపు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ ఖాతా, దరఖాస్తు ఫాంలను సంబంధిత క్లస్టర్ అధికారులకు లేదా వ్యవసాయ కార్యాలయంలో అందించాలన్నారు. అంతకు ముందు మండలంలోని ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ నిర్వహించారు. ఆమెవెంట ఏఈఓలు విజయ్‌కుమార్, సుజాత, పావని, అరుణలు ఉన్నారు.

నిజాయితీతో పనిచేయాలి

మర్రిగూడ: సమాజంలో పోలీస్ వృత్తి గౌరవప్రదమైనదని నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఎస్‌ఐ మునగాల కృష్ణారెడ్డి అన్నారు. నల్లగొండ 12వ బెటాలియన్ నుంచి నెల రోజులు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్‌ఐగా పనిచేసిన రాజీవ్‌ను గురువారం పోలీస్‌స్టేషన్‌లో శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో నరేందర్, వాహీద్, అశోక్, రమేష్, సైదులు, వినూత్, ప్రశాంత్, సందీప్, రవి, శిరీష, యాదయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి



పురస్కారం అందిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

రామగిరి(నల్లగొండ) : సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతులను ప్రోత్సహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా గురువారం నల్లగొండ డిపోలో ఉత్తమ డ్రైవర్లకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని సిబ్బందికి సూచించారు. రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.వాణి మాట్లాడుతూ డ్రైవర్లు వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కె.జానిరెడ్డి మాట్లాడుతూ అద్దె బస్సులు నడిపే డ్రైవర్లకు నిపుణులతో శిక్షణ ఇప్పిస్తున్నామన్నారు. అనంతరం రీజియన్, డిపో స్థాయిలో ఎంపిక చేసిన 19 మంది డ్రైవర్లను మెమెంటో, శాలువా, ప్రశంసా పత్రంతో సత్కరించారు. కార్యక్రమంలో రీజనల్ డిప్యూటీ మేనేజర్ మాధవి, శివశంకర్, డిపో మేనేజర్ పాల్గొన్నారు.

డాక్టర్ శ్రీనివాస్‌కు సన్మానం

శాలిగౌరారం: మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన వైద్యుడు ఆలేటి శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామీణ పేదలకు వైద్య సేవలు మరింత చేరులోకి తీసుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి బుధవారం నకిరేకల్‌లోని హరికృష్ణ హస్పిటల్‌ను సందర్శించి వైద్యసేవలు అందిస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలకు గాను స్థానిక బీసీ నేతలు గురువారం శ్రీనివాస్‌గౌడ్‌ను కలిసి సన్మానించారు. కార్యక్రమంలో శాలిగౌరరాం పీఏసీఎస్ సీఈఓ నిమ్మల ఆంజనేయులు, జెరిపోతుల చంద్రమౌళి, గుండగోని వెంకన్న, శీలం కట్టరాజు, బట్ట శ్రీనివాస్, వెంకటయ్య, లక్ష్మి శ్రీనివాస్, నగేష్, రాజు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పని

- నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయలేదని గాంధీ విగ్రహాలకు వినతులు అందించి బీఆర్‌ఎస్ నిరసనలు

నల్లగొండ టూటౌన్ : అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ పని అని బీఆర్‌ఎస్ పార్టీ నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నల్లగొండలోని రామగిరిలో ఉన్న గాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచించిందని గాంధీ విగ్రహానికి నిరసన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతుబంధు, ఇవ్వలేక చేతులెత్తేశారని, సన్నధాన్యానికి బోనస్ ఎగ్గొట్టారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, చీర పంకజ్‌యాదవ్, బొర్ర సుధాకర్, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, కరీంపాషా, వంగాల సహదేవరెడ్డి, సింగం రామ్మోహన్, కొండూరు సత్యనారాయణ, బోనగిరి దేవేందర్, జమాల్‌ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

చెవిలో పూలతో గాంధీ విగ్రహానికి వినతి

గాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్‌ఎస్‌వీ నాయకులు గురువారం పట్టణంలోని గాంధీ విగ్రహానికి చెవిలో పూలు పెట్టుకుని వినతి పత్రం అందజేశారు. బీఆర్‌ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్, మైనం యుగంధర్, అంబటి ప్రణీత్, కందుల సంపత్, అభిలాష్, మోహన్, పవన్, కళ్యాణ్, ప్రవీణ్, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ విగ్రహానికి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో 420 రోజుల కాంగ్రెస్ పాలన.. 420 మోసాలపై వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను వంచన చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

పెద్దకాపర్తిలో గాంధీ విగ్రహానికి వినతి

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలో గల గాంధీ గుడిలో గురువారం గాంధీ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేసేవరకు పోరాడుతాం

మునుగోడు: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ అమలు చేసేవరకు బీఆర్‌ఎస్ పార్టీ పోరాడుతుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేసే బుద్ధి ప్రసాదించాలని కోరుతూ గురువారం మునుగోడు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలోని గాంధీజీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి నేటికీ 420 రోజులైనా అమలు చేయడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర మాజీ చైర్మన్ పల్లె రవికుమార్, బీఆర్‌ఎస్ నాయకులు పగిళ్ల సతీష్‌కుమార్, మందుల సత్యం, పోలగోని సైదులుగౌడ్, శరత్‌బాబు, పూల వెంకన్న, ఏరుకొండ శ్రీను, ఐతగోని విజయ్‌గౌడ్, సురేందర్, సురేష్, జలేందర్, చంద్రస్వామి, సాంబయ్య, రవి, శ్రీను, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



నకిరేకల్ : గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



మునుగోడు : గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చిట్యాల: గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి

విద్యార్థులకు ఆర్ట్, క్రాఫ్ట్‌లో మెళకువలు



మట్టితో తయారు చేసిన వివిధ ఆకృతులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని కేంద్రీయ విద్యాలయంలో బ్యాగ్‌లెస్ డేస్ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌పై మెళకువలు నేర్పించారు. పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు 79 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్ట్ టీచర్ పి.శంకర్, క్రాఫ్ట్ టీచర్ టి.సుష్మ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు మట్టితో వివిధ త్రీడీ ఆకృతులను రూపొందించారు. కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయం అధ్యాపకుడు ఏ.రవికుమార్, సిబ్బంది ఎనయ్య, మనీషా, కరంజీత్, నెహ్రా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కల్లూరి యాదగిరికి నివాళి



నివాళులర్పిస్తున్న జూలకంటి రంగారెడ్డి

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెంలో మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి సంతాప సభ గురువారం నిర్వహించారు. సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి పాల్గొని యాదగిరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు, రవి, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి సన్మానం

మునుగోడు: ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలకు పైలెట్ ప్రాజెక్టుగా గుండ్లోరిగూడెం గ్రామాన్ని ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆ గ్రామస్తులు గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జంగిలి నాగరాజు, ఈర్ల సత్తయ్య, బొల్లం మహేష్, గడగోటి నవీన్, వర్రె సింహాద్రి ఉన్నారు.

పౌర హక్కుల దినోత్సవం

నార్కట్‌పల్లి : మండల పరిధిలోని గోపలాయపల్లి ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఆర్‌ఐ తరుణ్, మాజీ సర్పంచ్ భద్రాచలం, దారయాదయ్య, నర్సింహ, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చండూరు (గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఎలుగు నర్సమ్మ (80) కుటుంబానికి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కంచుకుంట్ల సంపత్ రూ.10 వేలు, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం రూ.5 వేలు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, మల్లేశం, పగిళ్ల యాదయ్య, హనుమంతు, కుమార్, కృష్ణయ్య, గోపాల్, ఆంజనేయులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

చండూరు : ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్ర జెండానే అని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం నెర్మట గ్రామంలో నూతనంగా నిర్మించిన సీపీఎం దిమ్మె జెండా ఆవిష్కరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, కర్నాటి మల్లేశం, ఏర్పుల యాదయ్య, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనంజయ, అచ్చిన శ్రీనివాస్ పాల్గొన్నారు.